విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
28-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 116

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఆర్‌ఎస్‌ఎస్‌పై తన పోరాటం కొనసాగుతుంది

దానిని కూకటి వేళ్లతో పెకిలించాల్సిందే

నటుడు ప్రకాశ్ రాజ్ పిలుపు



**విశాఖపట్నం,(ప్రభాత సూర్య):** బీజేపీని పెంచి పోషిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్‌తో మనం

2లో

నకిలీ గాంధీల మాటలు

## ఎవరూ నమ్మరు


గాంధీల పేరుతో ఎన్ని పథకాలు ఉన్నాయో చెప్పాలి

బంగ్లా హిందువుల ఊచకోతపై కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు

మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు విమర్శలు



**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** దేశంలో నకిలీ గాంధీల మాటలు



2లో

తెలుగు రాష్ట్రాల్లో

## పెరిగిన చలి

పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



పంచాయితీ ఎన్నికల్లో

## పోరాటం అద్భుతం

### 3,400 తండాలను పంచాయితీలు చేసిన కెసిఆర్

- గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంపు
- కెసిఆర్ హయాంలోనే అభివృద్ధికి చిరునామా
- రేవంత్ రెడ్డి గాలికి సిఎం అయ్యాడు
- మహబూబాబాద్ సభలో కెటిఆర్ విసుర్లు

పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడింద్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళ్లు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు.

**మహబూబాబాద్,(ప్రభాత సూర్య):** మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు.'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను



2లో

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన నటుడు

కావాలనే కొందరు దుష్ప్రచారంపై ఆగ్రహం



## మహిళల వస్త్రధారణపై మాట్లాడరాదు

వారి స్వేచ్ఛను భంగం కలిగించరాదు

శివాజీ వ్యాఖ్యలపై నటుడు నాగబాబు

6లో

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



2లో

## నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

- ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం
- హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి
- కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం
- గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య
- న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్

## రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

జంతుబలులతో ఉన్మాదం

బర్త్‌డే రోజు ఇదేనా చేసేది

ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు

రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు

హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక



2లో

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు

23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్



# జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

- నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- సీఎం చంద్రబాబు కీలక సూచనలు



**అమరావతి,(ప్రభాత సూర్య)** :జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేశారు. జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

2లో

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు



**హైదరాబాద్,(ప్రభాత సూర్య)** :రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

2లో




ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి

# తీవ్ర ముప్పు

ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,(ప్రభాత సూర్య):** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

2లో

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

**హైదరాబాద్:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది.ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6–8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## నకిలీ గాంధీల మాటలు ఎవరూ నమ్మరు

ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు రఘునందన్ రావు. 'తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి ? రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్‌లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు.

## జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈరోజు సమావేశంలో 927 అభ్యంతరాలు, సూచనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్, మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను ఏపీ సర్కార్ జారీ చేయనుంది. అయితే, జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను నవంబరు 27వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే శనివారంతో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు. రేపు(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది మంత్రివర్గ ఉపసంఘం. కేబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31వ తేదీన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, నారాయణ హాజరయ్యారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప-2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

**హైదరాబాద్:** నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి



చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.. 166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి.

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు.

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. జఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు.కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

## ఆర్ఎస్ఎస్‌పై తన పోరాటం కొనసాగుతుంది

పోరాటం చేయాలని ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యానించారు. మనం లేకపోయినా ఏదో ఒక రోజు కూకటి వేళ్లతో సైతం ఆర్ఎస్ఎస్‌ను పేకలించాలని హెచ్చరించారు. తాను సాంస్కృతికంగా ఆర్ఎస్ఎస్‌పై పోరాటం చేస్తానని పేర్కొన్నారు. భారతదేశంలో కనిపించని బ్రహ్మ రాక్షసుడు ఉన్నారని విమర్శించారు. కమలం పార్టీతో తాను పోరాడుతున్నానని.. తన పోరాటం ఆగదని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలోని ఏయూ గ్రౌండ్‌లో శ్రామిక ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు ప్రకాశ్‌రాజ్. సీఐటీయూకి తనకు అనుబంధం చాలా ఏళ్ల నుంచి ఉందని గుర్తుచేసుకున్నారు. వీధి నాటకాల నుంచే తన ప్రయాణం ప్రారంభమైందని ప్రస్తావించారు. అబద్ధం మాట్లాడటానికి ధైర్యం ఉండాలని.. నిజం మాట్లాడటానికి కాదని చెప్పుకొచ్చారు. ఈరోజు రైతుల గుండెల మీద ఆయా ప్రభుత్వాలు బిజినెస్‌మెన్‌లను కూర్చొబెడు తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు అన్నదాతల కనీస సమస్యలు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈరోజు ప్రజల గొంతుగా మారి తాను మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు ప్రకాశ్‌రాజ్.మన ప్రభుత్వాలు అమ్ముడు పోయాయని ఆరోపణలు చేశారు. రాజకీయ నేతలు మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** నటుడు శివాజీ బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్‌ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. శివాజీ స్టేట్‌మెంట్‌ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా మాటలు దొర్లాయని మహిళా కమిషన్ ముందు శివాజీ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని నటుడు చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల దండోరా చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్‌ల వస్త్రధారణను ఉద్దేశించి నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దానిపై సోషల్ మీడియాలో స్పందించిన శివాజీ.. తాను అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాను.. క్షమించాలని కోరారు.

# పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక డంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు.

'ఒకప్పుడు ఏ పల్లెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండె. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య



పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండే. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే. ఈ జిల్లాలో కడియం శ్రీహరి లాంటోళ్లు పార్టీ మారినా కార్యకర్తలు పార్టీ కోసం పని చేసిండ్రు. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు. లగచర్ల గురించి మహబూబాబాద్‌లో 30 వేల మందితో బీఆర్ఎస్ మీటింగ్ పెడితే.. ఆ దెబ్బకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, జైల్లో పెట్టిన గిరిజన బిడ్డలను విడిచిపెట్టింది. ఇయ్యాల కూడా నాకు మహబూబాబాద్‌కు వస్తుంటే గుండెలనిండా సంతోషం అనిపించింది' అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాయమాటలను గుర్తుచేశారు. మాయ మాటలతో గద్దెనెక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్ధాలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ దుమ్మెత్తిపోశారు.కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఆడపిల్లల పెళ్లిళ్లకు కేసీఆర్ ఒక లక్ష రూపాయలు మాత్రమే ఇస్తున్నడు.






# వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రమాణస్వీకారం

## బస్తి లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం..బస్తి ప్రజలకు నూతన కార్యవర్గం హామీ

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల వెంకటేశ్వర నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్, కోశాధికారిగా ఇ. అరవింద్, కార్యవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్ధులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సమావేశం

### నూతన జిల్లా స్థాయి కార్యకర్తగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన వేల్పుల శ్రీనివాస్ పటేల్

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా కార్యనిర్వహక సమావేశం కీసర గుట్టలో జిల్లాస్థాయి కార్యవర్గ సభ్యులకు నియాగమాక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శిగా తెల్ల హరికృష్ణ కి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యనిర్వక కార్యదర్శిగా పెరుమాల రాజ్ కుమార్ పటేల్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, కీసర మండల అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వత సతీష్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రంలో ఉన్న మన కుల సభ్యులందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాధికార దిశగా తీసుకువెళ్లాలని కోరుతూ, జిల్లాలో ఉన్న నియోజకవర్గం లో డివిజన్ లో సమావేశాలను ఏర్పాటు చేస్తూ యువతలో చైతన్యవంతం తీసుకురావాలని కోరారు.



# కల్వరి టెంపుల్‌లో ఘనంగా లో క్రిస్మస్ వేడుకలు..

### తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి, క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు..

### కల్వరి టెంపుల్ నిర్వాహకులు జయరాజ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** కల్వరి టెంపుల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సత్యం, ధర్మం, శాంతి అనే ఆయుధాలను ప్రపంచానికి అందించిన కరుణామయుడు శాంతిదూత ఏసు ప్రభు, ప్రేమ,దయ,శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయం కల్వరి టెంపుల్ నిర్వాహకులు జయరాజ్ మాట్లాడుతూఈ అత్భుతమైన కల్వరి టెంపుల్ మందిరం లో క్రిస్మస్ పర్వదినం సందర్బంగా అత్భుతమైన నాలుగు ఆరాధన లు జరుగుతున్నాయి. ఉదయం 6 గంటలకు, 10 గంటలకు, మధ్యాహన్నం 12 గంటలకు, సాయంత్రం 6గంటలకు, ఆరాధనలు ఉన్నాయి. కావునా భక్తులు తమకు వీలైన సమయంలో దేవుని ఆరాధన లో పాల్గొనాలని, దైవాశీస్సులు పొందాలని కలవరి టెంపుల్ తరపున కోరుచున్నాము. క్రీస్తు పుట్టినరోజు సందర్బంగా రెండు తెలుగు రాష్టాల ప్రజలందరికి, క్రైస్తవ సోదర,సోదరీమణులకు, క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# పార్టీలో కోవర్టుల వల్లే అభ్యర్థి ఓటమి

### కోవర్టులను గుర్తించాం త్వరలోనే సస్పెండ్ చేస్తాం :

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 27( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నిర్వహించిన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ హాజరై ఈ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నిలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి ఓటమికి గల కారణాలను సమీక్షించి, ముఖ్యుల, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకున్నా అనంతరం పూర్తి ఆధారాలతో త్వరలోనే (వారం రోజుల్లో) పార్టీలో ఉంటూ ప్రత్యర్థికి మద్దతుగా నిలిచిన వారిని పార్టీ నుంచి తొలగిస్తామన్నారు. నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న తెలంగాణ బిక్షం, చిలువేరు (లారీ) బిక్షం లు స్వయంగా పదవుల నుండి వైదొలుగుతున్నట్టు ప్రకటించారు. భవిష్యత్తులో గ్రామంలో ఏర్పడబోయే నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని పార్టీ సంస్థగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేస్తామని వారు తెలిపారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన అంతటి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో నా గెలుపును ఆకాంక్షిస్తూ మద్దతుగా నిలిచిన పార్టీ పెద్దలకు,పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ -పుట్టపాక రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి..

### మాజీ జడ్పీటీసి కర్నాటి వెంకటేశం.



**గట్టుప్పల్ ప్రభాత సూర్య డిసెంబర్ 27:** గట్టుప్పల్ నుంచి పుట్టపాక గ్రామం వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని జడ్పిటిసి మాజీ సభ్యుడు కర్నాటి వెంకటేశం పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో కోటి ముప్పై తొమ్మిది లక్షల రూపాయలు(1.39కోట్లు) పంచాయతీరాజ్ నిధుల నుంచి మంజూరయ్యాయి. గట్టుప్పల్ నుంచి పుట్టపాక, తెరట్పల్లి నుంచి నామపురం, కొండాపురం నుంచి కొంపెల్లి రోడ్లకు ఒకే ప్యాకేజీలో శశాంక్ కు కాంట్రాక్టు ఇచ్చారు. కానీ గట్టుపల్ - పుట్టపాక రోడ్డును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ రోడ్డును ఆర్అండ్ బీ కి మార్చే ప్రయత్నం చేస్తున్నారని గత కొన్ని నెలలుగా ఊహగానాలు వస్తున్నాయే తప్ప మార్చే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. స్థానిక నాయకులు చొరవ తీసుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మాజీ.జడ్పీటీసి సభ్యుడు కర్నాటి వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం




**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 27( ప్రభాత సూర్య):** విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన 'ప్రజాబాట' కార్యక్రమంలో భాగంగా మండలంలో విద్యుత్ వాహకాలను అనగా ట్రాన్స్ఫార్మర్స్ పరిసరాల్లో శుభ్రం చేయడం,లూజ్ లైన్లను సరిచేయడం విద్యుత్కు సంబందించిన పనులను పరిశీలించడం జరిగింది. ప్రజలతో నేరుగా మమేకమై వారిసమస్యలను తెలుసుకోవడం, విద్యుత్ సరఫరాకు సంబంధించిన వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం లేదా పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలను సందర్శించి, వినియోగదారులతో మాట్లాడి, విద్యుత్ సంబంధిత సమస్యలు, మెరుగుదలపై సూచనలు తీసుకోవడం జరుగుతుంది. తక్షణమే మరమ్మత్తులు, సంరక్షణ పనులు చేపట్టడం, విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచడం ఈ కార్యక్రమం ద్వారా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీఈ రూరల్ బాలస్వామి, డి.ఈ చౌటుప్పల్ మల్లికార్జున్,ఏడిఈ చౌటుప్పల్ పద్మ, ఏఈ నారాయణపురం దివ్య, ఎస్.బి.ఈ మల్లేష్, ఎల్ఐ.సురేందర్ రెడ్డి, ఎల్.ఎం కృష్ణ రెడ్డి, నరసింహ, గణేష్, మధుసూదన్ రెడ్డి, ఏఎల్ఎంఎస్ మహేష్,సుమన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కారును ఢీకొన్న లారీ

### ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

జగిత్యాల,డిసెంబరు27: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి–కోరుట్ల జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద గుండు ప్రాంతంలో కారు, లారీ ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మృతిచెందగా, వారి కుమార్తె తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్, అతని భార్య లావణ్య, కుమార్తె కీర్తితో కలిసి జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి కారులో వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వెళుతుండగా.. పెద్దగుండు ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న కారు, లారీ పరస్పరం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన కీర్తిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హైద్రాబాద్ మొత్తం లో ఒక్క చందానగర్ సర్కిల్ పేరు ను ఎవరి కోసం మార్చారు?

### సర్కిల్ కార్యాలయాలన్నీ చందానగర్ లో పేరు మాత్రం మియపూర్..

### బొబ్బ నవతారెడ్డి ధ్వజం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** కొత్త సర్కిల్ గా మియపూర్ పేరు పెట్టడం ఎవరికి అభ్యతరం కాదు కానీ చందానగర్ సర్కిల్ పేరును తీసివేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చందా నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ధ్వజ మెత్తగా రాజకీయాలకు అతీతంగా ఈ విషయం పై నాయకులు స్పందిస్తారా?లేరా? అని ఆమె ప్రశ్నించారు.ప్రజాప్రతినిధుల అండతో పేరు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులకు చందానగర్ సర్కిల్ పేరు తిసివేయటానికి బాధ్యత వహిస్తారా లేదా? కొంత మంది ప్రజాప్రతినిధుల (బినామిల)కోసమే పేరు మార్పు దశాబ్దాకాలంగా ఉన్న చందానగర్ పేరు ని తీసివేయటం ఎవరి ప్రోద్బలం తో జరిగిందో తెలపాలి ప్రజాప్రతినిధుల స్వలాభం కోసం అధికారులు పని చేయడం దారుణం అని పార్టీలకు అతీతంగా నాయకులు అందరం స్పందించాలి. చందానగర్ డివిజన్ మాజీ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి పిలుపునిచ్చారు.

# నర్సాపూర్ డబల్ బెడ్ రూమ్ ల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలంటూ నిరసన**

**పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయడానికి సీఎంకు సమయం లేదు**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి**






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 27:** మెదక్ జిల్లా నర్సాపూర్ లో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఎం డౌన్ డౌన్, నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని, జై తెలంగాణ, కెసిఆర్ జిందాబాద్ అంటూ.. నినాదాలు చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం నర్సాపూర్ పట్టణానికి చెందిన కొంతమంది నిరుపేదలు తమను కలిసి పట్టణంలోని డబల్ బెడ్ రూములు తమకు ఇప్పించవలసిందిగా ప్రాధేయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధను గమనించిన తాము వెంటనే స్పందించి రెండు రోజుల్లో మీ కోసము ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని వారికి వివరించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇచ్చే సమయంలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగగా ప్రభుత్వం మారడంతో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయడం ఆగిపోయిందని అన్నారు. ఈ ఇండ్లు గత ప్రభుత్వం కేసీఆర్ మంజూరు చేశారు మరి ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం




అధికారంలోకి వచ్చింది కనుక ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే అవి పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు పంచి ఇవ్వకపోవడాన్ని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల మీద ప్రేమ లేదని దీనిబట్టి తెలుస్తుందని అన్నారు. నర్సాపూర్ పట్టణంలో జీవనం కొనసాగిస్తున్న పేదలు కిరాయిండ్లలో నివసిస్తూ వేలకు వేలు కిరాయిలు కడుతూ జీవనం నెట్టుకొస్తున్నారని, అలాంటి వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే కిరాయి ఇండ్లలో ఉండి కిరాయిలు కట్టే పరిస్థితి తగ్గుతుందని అన్నారు. వారి జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. నర్సాపూర్ పట్టణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 252 ఇప్పటివరకు అన్ని పనులు పూర్తి చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, ఇంకా 248 ఇండ్లు ఆయా దశల్లో పనులు చేయవలసి ఉందని అన్నారు. వాటిని పూర్తి చేయడానికి బడ్జెట్ అవసరం అన్నారు. వెంటనే మిగతా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయడానికి బడ్జెట్ రిలీజ్ చేసి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆమె సూచించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయితున్న ఇప్పటివరకు ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మనసు రావడంలేదని ఆమె విమర్శించారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తన మనవడితో అలాగే ఫుట్బాల్ ఆటగాడు మేస్సితో 100 కోట్లు ఖర్చుపెట్టి ఫుట్బాల్ ఆడడానికి సమయం వచ్చింది కానీ పేదలకు ఇండ్లు పంపిణీ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయం దొరకలేదని ఆమె అన్నారు. నర్సాపూర్ పట్టణంలో లబ్ధిదారులందరూ నిరుపేదలైన వారు, పూరి గుడిసెల్లో నివసించేవారు, కిరాయి ఇళ్లలో నివసించేవారు ఉన్నారని, ఒకే ఇంట్లో నలుగురు ఐదుగురు అన్నదమ్ములు ఉన్నవారు ఉన్నారని, వీరందరు నిరుపేదలు కనుక వీరికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సంక్రాంతి పండుగ లోపు ఇవ్వకుంటే, లబ్ధిదారులతో కలిసి డబుల్ బెడ్ ఇండ్లు స్వాధీనం చేసుకొని తాళాలు పగలగొట్టి మేమే వారిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి పంపిస్తామని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హెచ్చరించారు.



## 164 వ వారం కి చేరిన అన్నదాన కార్యక్రమం....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 164వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి హెూప్ ఫౌండేషన్ అన్నె అపర్ణ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హెూప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హెూప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద ఘటనలో గాయపడ్డ బాధితులకు సిపిఎం పరామర్శ

- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి
- ఆర్టీసీ బస్సుల్లో అధిక ప్రయాణాలతో నిత్యం ప్రమాదాలే
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతివేల మానిక్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 27 :** శనివారం కంది శివారులో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతివేల మాణిక్ పరామర్శించారు. ఆర్టీసీలో ఫిట్నెస్ లేని బస్సులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయన్నారు. బస్సుల్లో అత్యధికమంది ప్రయాణికులు ఉండడం చేత నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నాయని అన్నారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని భావిస్తున్న నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గాయపడ్డ బాధిత కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించడమే నిజమైన సంస్కారం...

**సీనియర్ పాత్రికేయుడు రాహుల్ ప్రదీప్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సూర్య):** తల్లిదండ్రులను గౌరవిస్తూ, వారిని మన సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని, రాబోయే తరాలకు మనమే ఆదర్శంగా నిలవాలని సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్ అన్నారు. కూకట్పల్లి భాగ్యనగర్ కాలనీలో తమ తల్లిదండ్రులు దాసరి శ్రీనివాసరావు, ప్రసన్నల జ్ఞాపకార్థం ప్రతి శనివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమం నేటితో 28వ వారానికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అమ్మానాన్నల పేరుతో ప్రతి వారం దాదాపు వెయ్యి మందికి అన్నదానం చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులే మనకు ప్రత్యక్ష దైవమని, వారికి ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా మానవత్వం, సేవాభావం, కుటుంబ విలువలు మరింత బలపడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## ముదిరాజ్ లకు మెరుగైన అవకాశాల కోసం పోరాటం

**ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (ప్రభాత సూర్య) :** ముదిరాజుల ప్రధాన ఏజెండా బీసీ డీ నుండి ఏలోకి మార్చితే ఉద్యోగ ఉపాధి విద్య రాజకీయ చైతన్య అవకాశాల్లో తమ కులస్తులకు మెరుగైన అవకాశాలు అందుతాయన్న ఏకైక ఉద్దేశంతో పోరాట సాగుతుందని ఇప్పటికే గ్రామస్థాయిలో సేకరించిన పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించడం జరిగిందని ఎమ్మార్వో కార్యాలయాల్లో జరిగిన నిరసన కార్యక్రమాలతో పాటు ముదిరాజుల హక్కులకు బీసీ డీ నుండి ఏలోకి మార్చే ప్రతిపాదన రూపొందించడం జరిగిందని ఎన్నికల షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వ ఇబ్బందుల కారణంగా పోరాటాన్ని వాయిదా వేసి తిరిగి ప్రారంభించడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ స్పష్టం చేశారు. దీనికోసం ఈనెల 29న బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందించి ఆ తదుపరి బీసీ కమిషన్ కు మెమోరాండం సమర్పణ తదుపరి చర్యలపై కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు స్పష్టం చేశారు. మహాసభ రాష్ట్ర నాయకులు జిల్లా నేతలు ఈ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## వెచ్చదనం కోసం ఇంట్లో నిప్పుల కుంపటి

**అర్ధరాత్రి వేళ విషవాయువులకు ముగ్గురు మృతి**

పాట్నా,డిసెంబరు27: చలికాలం నేపథ్యంలో గదిలో వెచ్చదనం కోసం మంట రాజేసి ఒక కుటుంబం నిద్రించింది. విష వాయువులు వెలువడంతో ఒక వృద్ధురాలు, ముగ్గురు పిల్లలు మరణించారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్లోని చాప్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చాప్రాకు చెందిన ఒక కుటుంబం గురువారం రాత్రి వేళ గదిలో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటి వెలిగించారు. తలుపులు, కిటికీలు మూసేశారు. ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఆ గదిలో నిద్రించారు. కాగా, బొగ్గుల కుంపటి మండటంతో ఆ గదిలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయాయి. విషపూరిత కార్బన్ మోనాక్సైడ్ పేరుకుపోయింది. దీంతో ఆ గదిలో నిద్రించిన ఎనిమిది మంది స్పృహ కోల్పోయారు. శుక్రవారం తెల్లవారుజామున కింది అంతస్తులో నివసించే బంధువులు పైకి వెళ్లి చూశారు. ఆ గదిలో ఉన్న వారి పరిస్థితి చూసి ఆందోళన చెందారు. మరోవైపు వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మూడేళ్ల తేజాంష్ కుమార్, ఏడు నెలల గుడియా కుమారి, ఆదియా కుమారి, 70 ఏళ్ల కమలావతి దేవి అప్పటికే మరణినంచినట్లు డాక్టర్లు నిర్ధారించారు. 25 ఏళ్ల ఆర్య కుమారి, 24 ఏళ్ల ఆర్య సింగ్, 25 ఏళ్ల అనిషా, 35 ఏళ్ల అమిత్ అలియాస్ సోనుకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఆ తర్వాత బొగ్గుల కుంపటి ఉంచిన గదిని పరిశీలించారు. ఫోరెన్సిక్ బృందాన్ని పంపి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు శీతాకాలంలో మూసి ఉన్న బెడ్ రూముల్లో బ్రజియర్లు, హీటర్లు, బ్లోయర్లను ఉపయోగించవద్దని ఆ జిల్లా అధికారులు సూచించారు. నిద్రించే గదిలో సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలని కోరారు. తద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## రాజీనామా చేసినా..విజయం తనదే

**దానం నాగేందర్ ఆసక్తికర కామెంట్**



హైదరాబాద్,డిసెంబరు27: రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పోటీ చేయాల్సి వస్తే మళ్లీ విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. హిమాయత్నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## అన్‌లైన్ గేమ్స్ బారిన మరో యువకుడు బలి

### డబ్బులు పోగొట్టుకోవడంతో ఆత్మహత్య

మేడ్చల్,డిసెంబరు27: జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సిద్దిపేట జిల్లాలో పులి సంచారం

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

సిద్దిపేట,డిసెంబరు27: సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది. ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

## నాంపల్లి లోని మనోరంజన్ కోర్టుకు హాజరైన సీతక్క

హైదరాబాద్: మంత్రి సీతక్క శనివారం నాంపల్లి లోని మనోరంజన్ కోర్టుకు హాజరైయారు. సీతక్క మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో కరోనని ఆరోగ్యశ్రీలో ఇందిరా చౌక్ లో ధర్నా చేస్తే కేసులు బనాయించారు. కరోనని ఆరోగ్యశ్రీలో చేర్చాలని శాంతియుతంగా ధర్నా చేస్తే గత ప్రభుత్వం ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మంత్రి సీతక్క పైన మరి కొందరు కాంగ్రెస్ నాయకులు పైన కేసులు నమోదు అయ్యాయి. ఈ విషయంలో ఈ రోజు కోర్టుకు సీతక్కహజరయ్యారు.

## గురువులను మరవొద్దు

హైదరాబాద్: విద్యార్థులు తాము చదువుకునే విద్యలో రాణించగలిగితే జీవితాంతం అందరికీ ఆదర్శంగా నిలుస్తారని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు అన్నారు. తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులు ఎన్నటికీ మరవకూడదని సూచించారు. నేడు కూకట్ పల్లి కేపి.హెచ్.బి కాలనీ లోని పీ ఎం ఆర్ ఎంపైర్ లో ఆలివ్ స్వీట్స్ అకాడమిక్ ఎక్సలెన్సర్ అవార్డు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం మూసాపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతిలో 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంకు తెచ్చుకున్న జనం సోనియాను అభినందించి ఆలివ్ అకాడమిక్ ఎక్సెన్స్ అవార్డు తరపున లక్ష రూపాయల చెక్కును సోనియాతో పాటు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మిగతా 12 మంది విద్యార్థులకు పదివేల చొప్పున చెక్స్ ను సంస్థ వ్యవస్థాపకుడు దొర రాజు అందజేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలుస్తూ పదో తరగతిలో ప్రతిభ కనబరుస్తున్న వారిని గుర్తించి ప్రతి సంవత్సరం ఇలానే నగదు బహుమతిని అందజేస్తున్నామని దొర రాజు ప్రకటించారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగుతూనే ఉందని అన్నారు. నేడు రెండు లక్షల 20వేల రూపాయల నగదు బహుమతిని విద్యార్థులకు అందించామని అన్నారు. త్వరలో జరగబోయే పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈసారి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాలని ఆయన కోరారు. అదేవిధంగా మొదటి బహుమతి సాధించిన సోనియా కుటుంబ సభ్యులకు మొట్టమొదటి ఫ్లైట్ ఎక్స్పీరియన్స్ సైతం తమ సంస్థ నుండి వారికి గిఫ్ట్ రూపేనా అందజేస్తామని అన్నారు

## ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టిన బీసీలు

హైదరాబాద్: బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం మోసం చేసినప్పటికీ బీసీ లు తిరగబడి పంచాయతీ ఎన్నికల్లో 52 శాతం సీట్లు సాధించారు.ప్రభుత్వం గనక 42 రిజర్వేషన్ అమలుచేస్తే మరో 20 శాతం సీట్లు పెరిగేవి బీసీ లను రాజకీయంగా ఎదగ నీయకూడదని ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు తిప్పికొట్టారు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు.విద్యానగర్ నగర్ లో బీసీ నాయకులతో ఆయన ఆవేశం ఏర్పాటు చేశారు.అనంతరం అర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయ రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీలు ద్వంద వైఖరిని అవలంబించాయని అన్నారు. బీసీలు తిరగబడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు

## ఒకే హాల్ లో 150 మంది విద్యార్థుల పరీక్ష

### మాతృశ్రీ కాలేజీలో విద్యార్థుల అందోళన

**రంగారెడ్డి:** నాదర్గుల్ మాతృశ్రీ కాలేజీలో ఎగ్జామ్స్ సెంటర్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విద్యార్థులు ఆరోపించారు. థర్డ్ ఇయర్ ఫైనల్ సెమిస్టర్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులను ఒకే హాల్లో 150 మంది విద్యార్థులను కూర్చోపెట్టారు. కాలేజీలో సరైన వసతులు ఏర్పాటు చేయకపోవడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒకే హాల్లో 150 మంది ఎలా ఎగ్జామ్ రాస్తారంటూ నిలదీసారు.

# ఫస్ట్ వీక్ లో కేబినెట్ విస్తరణ ?

హైదరాబాద్, డిసెంబర్ 27: తెలంగాణ సీఎం రేవంత్ మరోసారి ఢిల్లీ బాటపట్టారు. శనివారం జరగబోయే సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత పార్టీ పెద్దలతో రేవంత్ భేటీ అవుతారు. ఫుల్ కేబినెట్ కూర్పు కోసం అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. జనవరి 1 తర్వాత.. విస్తరణ ఉంటుందనే ప్రచారం కూడా ఉంది.రేవంత్ కేబినెట్‌లో ప్రస్తుతం ఇద్దరికి మాత్రమే ఖాళీ ఉంది. ఆ రెండు బెర్త్‌ల కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవి ఆశిస్తున్నారు మల్‌రెడ్డి రంగారెడ్డి. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షితో పాటు పీసీసీ చీఫ్ గతంలోనే హామీ ఇచ్చారని చెప్తున్నారాయన. గత విస్తరణ సమయంలోనే ఆయనకు పదవి రాకపోవడంపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కులమే



అడ్డంకి అయితే.. బీసీకి మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే.. తానే స్వయంగా రాజీనామా చేసి బీసీని గెలిపించుకుంటానంటూ బాహాటంగానే చెప్పారాయన.ఇక.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కూడా గతంలో పార్టీ హామీ ఇచ్చింది. తనకు మంత్రి పదవి ఖాయమైందంటూ ఇప్పటికే ఆయన పలుమార్లు ప్రకటించుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలు కూడా కట్టారు. పంచాయతీ ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా తనకు మంత్రి పదవి వస్తుందంటూ బహిరంగంగానే చెప్పారు.మరోవైపు బీసీ కోటాలో ఆదిశ్రీనివాస్, ఎస్టీ కోటాలో బాలు నాయక్ పేర్లు కూడా మంత్రి పదవి రేసులో వినిపిస్తున్నాయి. ఒక బీసీ, ఒక ఓసీకి ఇస్తారా.. లేదంటే, రెండూ ఓసీలకే ఇస్తారా అనేదే ఇప్పుడు సస్పెన్స్. కేవలం విస్తరణకే పరిమితమా.. లేక, శాఖల మార్పులు కూడా ఉంటాయా అనే దానిపైనా పార్టీలో చర్చ జరుగుతోంది.చీఫ్ విప్‌తో పాటు అడ్లూరి స్థానంలో ఖాళీ అయిన విప్ భర్తీపైనా పార్టీ ఫోకస్ పెట్టింది. మంత్రి పదవి దక్కని వాళ్లతో పాటు సీనియర్లు.. విప్ పదవి రేసులో ఉన్నారు. అదే సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్‌ను నియమించేందుకూ రేవంత్ కసరత్తు చేస్తున్నారు. అన్ని పదవులు భర్తీ చేసి.. కొత్త ఏడాదిలో ఫుల్ కేబినెట్‌తో ముందుకెళ్లాలని రేవంత్ భావిస్తున్నారు. మరి.. ఎవరికి ఏ పదవి దక్కుతుందనేది వెయిట్.. అండ్ సీ.

## సంధ్యా ఘటనపై చార్జీషీట్

**హైదరాబాద్, డిసెంబర్ 27 :** హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ షో తొక్కిసలాట ఘటనలో పోలీసులు విచారణ పూర్తి చేశారు. కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. అల్లు అర్జున్ పై కూడా అభియోగాలు నమోదు చేశారు. అల్లు అర్జున్ తో పాటు 23 మందిపై ఛార్జిషీట్ దాఖలయింది. ఏ-1గా సంధ్య థియేటర్ మేనేజ్మెంట్, ఏ-11గా అల్లు అర్జున్.. అల్లు అర్జున్, ఆయన మేనేజర్, వ్యక్తిగత సిబ్బందితో సహా 8 మంది బౌన్సర్లపై అభియోగాలు నమోదు చేశారు. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్లు నిర్ధారించారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా అల్లు అర్జున్ తన వ్యక్తిగత సిబ్బందితో కలిసి సంధ్య థియేటర్‌కు వచ్చారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున అభిమానులు గుమిగూడతారని ముందే తెలిసినప్పటికీ, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకుండా అక్కడికి రావడం వల్ల పరిస్థితి అదుపు తప్పిందని పోలీసులు నిర్ధారించారు. ఈ క్రమంలోనే జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా , ఆమె కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద ఘటనకు అల్లు అర్జున్ పరోక్షంగా బాధ్యుడని పోలీసులు అభియోగాలు మోపారు. దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో అల్లు అర్జున్‌తో పాటు ఆయన మేనేజర్, వ్యక్తిగత సిబ్బంది , 8 మంది బౌన్సర్ల పేర్లను చేర్చారు. జనాలను నియంత్రించడంలో విఫలమవ్వడమే కాకుండా, పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసినందుకు వీరిపై చర్యలు తీసుకున్నారు. అల్లు అర్జున్‌ను పోలీసులు ఇప్పటికే ఈ కేసులో నిందితుడిగా చేర్చి, అధికారికంగా అరెస్ట్ ప్రక్రియను కూడా పూర్తి చేసినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. సంధ్య థియేటర్



యాజమాన్యం, మేనేజర్ కూడా ఈ ఘటనలో ప్రధాన బాధ్యులుగా తేలారు. థియేటర్ సామర్థ్యానికి మించి జనాలు వస్తున్నారని తెలిసినా, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వడంలో విఫలమవడం వల్లనే ఈ ప్రాణనష్టం జరిగిందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు. థియేటర్ వద్ద కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదని సాంకేతిక ఆధారాలతో పోలీసులు నిరూపించారు.ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిధిలోకి వెళ్లడంతో, అల్లు అర్జున్‌తో పాటు థియేటర్ యాజమాన్యంపై కోర్టు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్నది ఉత్కంఠగా మారింది. సంధ్యా థియేటర్ క్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు. శ్రీతేజ్ మెదడుకు గాయం కావడంతో కోలుకోవడానికి సుదీర్ఘ కాలం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. శ్రీతేజ్ పేరుతో రెండు కోట్లు డిపాజిట్ చేశారు. ఆ వడ్డీతో పాటు చికిత్సకు అయ్యే ఖర్చులను పుష్ప నిర్మాతలు, అల్లు అర్జున్ భరిస్తున్నారు. తొక్కిసలాట జరిగి ఏడాది అయిన సందర్భంగా శ్రీతేజ్ ను పలువురు పరామర్శించారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారు

వికారాబాద్: పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నేతలు పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ సాకేత్ నగర్ లో ఒక జిమ్ పార్క్ ను పరిశీలించి మాజీ వికారాబాద్ మునిసిపల్ కమిషనర్ తో మాట్లాడారు. తరువాత ప్రభుత్వ పాత ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి లో ట్రీట్మెంట్ అడిగి తెలుసుకున్నారు.పట్టణంలోని కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలిం,ఆరు. మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి వికారాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు మెతుకు ఆనంద్ మంచి రెడ్డి కిషన్ రెడ్డి నరేందర్ రెడ్డి ,మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులే అడ్డుకుంటున్నారు . 90 శాతం బిఆర్ఎస్ హయం లో పూర్తయిన ప్రాజెక్టును మిగతా పది శాతం పూర్తి చేసి వ్యవసాయ రైతులకు నీళ్లను అందించాలని తట్టెడు మట్టి తీయకుండా ప్రాజెక్టు పనుల పై దృష్టి సారించకుండా పిచ్చి పిచ్చి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సోయి తెచ్చుకొని త్వరలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నూ పూర్తి చేసేవిదంగా పనులు ప్రారంభించలని కోరారు లేకపోతే గ్రామస్థాయి మరియు మండల స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలనూ మొండి వైకిరిని ప్రజల్లో తీసుకెళ్లి చైతన్యం కలిపిస్తాం అని తెలియజేసారు.

## మహిళల వస్త్రధారణపై మాట్లాడరాదు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై మెగా బ్రదర్ నాగబాబు తీవ్రంగా స్పందించారు. ఈ అంశంపై నాగబాబు మాట్లాడుతూ సమాజంలో ఇంకా బలంగా కొనసాగుతున్న పురుషాధిక్య ఆలోచనలను తీవ్రంగా ఖండించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలనే విషయంపై ఎవరికీ సూచనలు చేసే హక్కు లేదని స్పష్టం చేస్తూ, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను రాజకీయ నాయకుడిగా గానీ, సినిమా ఇండిస్ట్రీకి చెందిన నటుడిగా గానీ కాకుండా, ఒక సామాన్య పౌరుడిగా ఈ అంశంపై మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఇటీవల మహిళల దుస్తులపై కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సమాజంలో ప్రమాదకరమైన ఆలోచనలకు దారి తీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శివాజీ ఇంటర్వ్యూలో



చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇవి మోరల్ పోలీసింగ్‌కు దారితీసే మాటలని, ఇలాంటి ఆలోచనలు సమాజానికి హానికరమని అన్నారు. 'ఆడపిల్ల ఎలా ఉండాలి, ఏ దుస్తులు వేసుకోవాలి, ఎలా మాట్లాడాలి అన్నదానిపై ప్రతి ఒక్కరూ తీర్పులు చెప్పడం మానాలి. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. మహిళల స్వేచ్ఛను కట్టడి చేసే హక్కు ఎవరికీ లేదు' అని నాగబాబు వ్యాఖ్యానించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలో చెప్పే అధికారం పురుషులకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని సమర్థించే మహిళలను చూసి తనకు బాధ కలుగుతుందని కూడా చెప్పారు. సమాజం ఏమనుకుంటుందో, భర్త ఏమనుకుంటాడో అన్న భయంతో కొందరు మహిళలు కూడా ఈ మోరల్ పోలీసింగ్‌కు మద్దతు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్ కాలానుగుణంగా మారుతుందన్న నాగబాబు.. మహిళల దుస్తులను బట్టి వారి క్యారెక్టర్‌ను అంచనా వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకప్పుడు తానూ ఇలాంటి ఆలోచనలతోనే మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని, కానీ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న తర్వాత తన ఆలోచనలను మార్చుకున్నానని చెప్పారు. 'నాకేం హక్కు ఉంది మహిళల గురించి తీర్పులు చెప్పడానికి ?' అని తాను తనను తానే ప్రశ్నించుకున్నానని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వారి దుస్తుల వల్ల కాదని, అది పూర్తిగా పురుషుల క్రూరత్వం, పశుబుద్ధి వల్లేనని నాగబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. కొంతమంది పురుషులు మహిళలను విలాస వస్తువుల్లా చూస్తున్నారని, అలాంటి ఆలోచనలు ఉన్నవారికి మహిళ ఏ దుస్తులు వేసుకున్నా తేడా ఉండదని అన్నారు. సమస్య మహిళల దుస్తుల్లో కాదని, మగవారి ఆలోచనల్లో ఉందని స్పష్టం చేశారు.

## కేటీఆర్ తన తప్పులు తెలుసుకోవాలి: దానం నాగేందర్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గెలిపించడం , ఓడించడం అనేది ప్రజలు చూసుకుంటారని... మొదట కేటీఆర్ చేసిన తప్పులను తెలుసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిని ఏక వచనంతో మాట్లాడింది బిఆర్ఎస్ నాయకులే అని దానం అన్నారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాలని , అది మరిచి విమర్శలు చేస్తే , ప్రతి విమర్శలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని దానం హెచ్చరించారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ... కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు పక్కన పెట్టి , కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై చర్చకు రావాలన్నారు. ఇద్దరు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని... వాళ్ళు కేంద్ర మంత్రుల లేక రాష్ట్ర మంత్రుల స్పష్టత ఇవ్వాలన్నారు. హోంశాఖ సహాయ మంత్రి అయిన బండి సంజయ్ పరిధిలోనే దర్యాప్తు సంస్థలు ఉంటాయని... అవినీతిపై ఆధారాలు ఉంటే విచారణ చేపట్టాలని దానం తెలిపారు. తన బలం కార్యకర్తలే అని... ఈ స్థాయిలో తాను ఉన్నానంటే వారి వల్లే అని దానం అన్నారు. తాను రాజీనామా చేయడానికి , ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం తన కార్యకర్తలే అని తెలిపారు. వారి అండతోనే 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని ... ఉపఎన్నిక వస్తే కూడా గెలుస్తా అని దానం స్పష్టం చేశారు.



## ఎడిటోరియల్

# ఇక సర్కారీ మెట్రో..


హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో హెూల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ. 2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ. 2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు

## కమలంలో లీక వీరులు ఎవరు...

"మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దనిచెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం"..అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఎం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే. ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు. దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది. బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీ.. మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు రావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్‌గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా మోదీ ఆదేశించినా పట్టించుకోకపోవడం విచారకరం అంటూ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు.

# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

**ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు.**



కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు

బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జులై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

## గన్నవరంలో వంశీకి కలిసొచ్చేనా

గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి. ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది. వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది. గన్నవరం టీడీపీలో నెలకొన్న అసంతృప్తులను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## పరకామణి, కల్తీ నెయ్యి, పట్టు శాలువాలు

ఏడుకొండల వాడు, వడ్డీకాసుల వాడు..కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో..నిత్యం ఏదో ఒక ఇష్యూ సంచలనం సృష్టిస్తూనే ఉంది. ఇప్పటికే కల్తీ నెయ్యి, పరకామణి చోరీ ఎపిసోడ్ కొండంత వివాదంగా ఉండగా..ఈ మధ్యే పట్టు శాలువాల స్కామ్ అంటూ దుమారం లేచింది. ఈ ఇష్యూ అలా చల్లారిందో లేదో..ఇప్పుడు ఇంకో వివాదం వెలుగులోకి వచ్చింది. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనులపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గోవిందరాజస్వామి ఆలయంలో 50 కిలోల బంగారం మాయం చేశారన్న ప్రచారం సెన్సేషనల్ అవుతోంది. విమాన గోపురం బంగారం తాపడం పనులకు గత ప్రభుత్వం 100 కిలోల బంగారం కేటాయించగా..అందులో 50 కేజీల గోల్డ్‌ను మాయం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. 9 లేయర్లతో బంగారం తాపడం వేయాల్సి ఉండగా 2 లేయర్లే వేశారన్న టాక్ వినిపిస్తోంది. బంగారం తాపడం పనులు అసలు కాంట్రాక్టర్ కాకుండా సబ్ కాంట్రాక్టర్ నిర్వహించారన్న చర్చ జరుగుతోంది. ఆలయ గోపురంపై అప్పట్లో 30పైగా విగ్రహాలు ధ్వంసం చేసి బంగారం తాపడం పనులు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అవకతవకలపై చాలా సీక్రెట్‌గా విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ వ్యవహారంపై మరోసారి తిరుమల శ్రీవారి సెంట్రిక్‌గా తీవ్ర దుమారం నడుస్తోంది. గోవిందరాజస్వామి ఆలయ గోపుర తాపడం కోసం కేటాయించిన బంగారంలో గోల్‌మాల్ జరిగిందన్న ప్రచారం పొలిటికల్ కాంట్రవర్సీ అవుతోంది. ఇప్పటికే కల్తీ నెయ్యి ఎపిసోడ్ నేషనల్ టాపిక్ అయింది. దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి..హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసింది. ఆ తర్వాత పాత ఇష్యూ పరకామణి చోరీ కేసు కలకలం సృష్టించింది. ఫిర్యాదుదారుడు, సాక్షిగా ఉన్న ఆఫీసర్ అనుమానాస్పద మృతి చెందడంతో కూటమి వర్సెస్ వైసీపీ డైలాగ్ వార్‌కు దారితీసింది. ఇక శ్రీవారి పట్టువస్త్రాల స్కామ్ కూడా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు గోవిందరాజస్వామి ఆలయ తాపడం వ్యవహారంతో మరోసారి తిరుమల చుట్టే చర్చ జరుగుతోంది. ఏడాది కాలంలోనే నాలుగు అంశాలు శ్రీవారి భక్తుల మనసును గాయపరిచాయి. కల్తీ నెయ్యి, పరకామణి కేసులో వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ ఈవోలు అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. పట్టు శాలువాల వ్యవహారంలో విజిలెన్స్ దర్యాప్తు ఉత్కంఠ రేపుతోంది. గోవిందరాజ స్వామి ఆలయ గోపురం తాపడం తయారీలో..50 కిలోల బంగారం చోరీ అయినట్లు ప్రచారం జరుగుతుండటం సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వంలో తిరుమలలో జరిగిన అక్రమాలన్నీ ఒక్కొక్కటి బయటికి తీస్తున్నామని కూటమి పెద్దలు చెప్తుంటే..ప్రతీదానికి వైసీపీకి లింకు పెట్టే కుట్ర చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ లీడర్లు రివర్స్ అటాక్ చేస్తున్నారు. తమను హిందూ వ్యతిరేకులుగా చూపించి..లబ్ధి పొందే ప్రయత్నమే తప్ప..అసలు వాస్తవాలేంటో తేల్చడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందంటున్నారు వైసీపీ నేతలు.



# యంగ్ లుక్ తో అదరగొడుతున్న చిరంజీవి...

## ఫొటోలు ఇవిగో! బెస్ట్ డిజైన్ రూపొందిస్తే బహుమతి

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న కొత్త చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' నుంచి చిత్ర బృందం సరికొత్త హెచ్‌డీ స్టిల్స్‌ను విడుదల చేసింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. తాజాగా రిలీజ్ చేసిన ఫొటోల్లో మెగాస్టార్ చిరంజీవి తనదైన స్టైల్, ఎనర్జీతో ఆకట్టుకుంటున్నారు. ఈ స్టిల్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అభిమానులను ఉత్తేజపరుస్తూ ఓ ప్రత్యేక పోటీని కూడా ప్రారంభించారు. విడుదల చేసిన కొత్త స్టిల్స్‌తో క్రియేటివ్ డిజైన్లు రూపొందించాలని, వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రత్యేక '%మీ+%' మర్చండైజ్ బహుమతిగా అందిస్తామని తెలిపారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ భారీ మల్టీస్టారర్ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార, కేథరిన్ త్రెసా నటిస్తున్నారు. ఇందులో విక్టరీ వెంకటేశ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇద్దరు స్టార్ హీరోల కలయికలో వస్తున్న ఈ సినిమా సంక్రాంతికి ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



# సంక్రాంతి సినిమాలన్నీ బ్లాక్‌బస్టర్ అవ్వాలి: ప్రభాస్

## రిద్దీ కుమార్, మాళవికా మోహనన్, ప్రభాస్, నిధీ అగర్వాల్, మారుతి, టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్


"ది రాజా సాబ్' సినిమాలో మా నానమ్మగా జరీనా వాహబ్‌గారు నటించారు. ఆమె డబ్బింగ్ చెబుతుంటే నా సీన్స్ మర్చిపోయి నానమ్మ సీన్స్ చూస్తుండిపోయా. ఈ సినిమాలో నాతోపాటు మా నానమ్మ కూడా ఒక హీరో. ఇది నానమ్మ%-%మనవడి కథ" అని ప్రభాస్ తెలిపారు. ఆయన హీరోగా రూ పొందిన చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్దీ కుమార్ హీరోయిన్లుగా నటించారు. టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 9న రిలీజ్ కానుంది. శనివారం నిర్వహించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రభాస్ మాట్లాడుతూ%-% "నేను, మారుతి కలిసినప్పుడు అన్నీ యాక్షన్ సినిమాలు అయిపోతున్నాయి... ఫ్యాన్స్‌ని ఎంటర్‌టైన్ చేయాలన్నాను. ఫైనల్‌గా ఈ హారర్ కామెడీ సెట్ అయింది. నేనైతే మారుతిగారి రైటింగ్‌కి ఫ్యాన్ అయిపోయాను. క్లైమాక్స్‌ని పెన్ తో రాశావా? గన్ తో రాశావా? నిజం చెప్పు డార్లింగ్ (మారుతి). కొత్తపాయింట్ ఇది. ఈ సినిమాకి విశ్వప్రసాద్‌గారు హీరో. మూడేళ్లపాటు ఈ మూవీ తీసినప్పుడు.. అనుకున్న బడ్జెట్‌కంటే ఎక్కువ అవుతున్నా మేమైనా భయపడ్డాం కానీ ఆయన భయపడలేదు.. ఏంటి సార్ మీ ధైర్యం (నవ్వుతూ). ఈ మూవీ అనుకున్నప్పుడు తమన్ ఒక్కడే చేయగలడు... ఈ లెవల్ ఆర్ఆర్ చేయగలిగేవారు ఎవరున్నారు మనకి ఇండియాలో అనుకున్నాం. కెమెరామేన్ కార్తీక్‌గారు అద్భుతమైన వర్క్ చేశారు. రామ్-లక్ష్మణ్, సాల్మోన్ మాస్టర్స్ ఫైట్స్ ఇరగదీశారు. మనకి పదిహేనేళ్ల తర్వాత వినోదం అందిస్తున్నారు మారుతిగారు. మరి... చూసుకోండి.

# పేరు ముందు ట్యాగ్ వద్దనుకున్నా!



అంతర్జాతీయ ప్రమాణాలతో 'డెకాయిట్' చిత్రాన్ని తీశామన్నారు హీరో అడివి శేష్. షానియల్ డియో దర్శకత్వంలో తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ లవ్, యాక్షన్ డ్రామా టీజర్‌ను గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ప్రేమ, దోపిడీ ప్రధానాంశాలుగా సాగే ఈ కథలో అడివి శేష్ మాస్ అండ్ రగ్గ్‌డ్ పాత్రలో కనిపించారు. ఆయన క్యారెక్టర్ మల్టీషేడ్స్‌తో ఆకట్టుకుంది. యాక్షన్ సన్నివేశాలు రోమాంచితంగా సాగాయి. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ సినిమాకు సునీల్ నారంగ్ సహనిర్మాత. ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ 'దర్శకుడు షానియల్ డియో నా బెస్ట్ ఫ్రెండ్. ఇద్దరం యూఎస్‌లో కలిసి పెరిగాం. ఒకరి సంస్కృతిని ఒకరం అర్థం చేసుకొని మంచి హైబ్రిడ్ సినిమా చేశాం. తను సాంకేతికంగా హాలీవుడ్ స్టైల్లో తీశాడు. నాగార్జున 'హలో బ్రదర్' సినిమాలోని 'కన్నెపెట్టరో కన్ను కొట్టరో..' పాటను బీజీఎం కోసం ఉపయోగించాం' అన్నారు. ఇప్పటికీ చాలా సినిమాల్లో నటించినా పేరు ముందు ట్యాగ్ ఎందుకు పెట్టుకోలేదని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు అడివి శేష్ బదులిస్తూ 'చిన్నప్పుడే అమ్మానాన్న నాకు 'అడివి శేష్' అనే ట్యాగ్ ఇచ్చారు. అందుకే మరో ట్యాగ్ వద్దనుకున్నా. ఏదో ఒక ట్యాగ్ పెట్టుకోవడం నాకు నచ్చదు. మంచి సినిమాలతో నటుడిగా గుర్తుండిపోవాలన్నదే నా అభిమతం' అని చెప్పారు.

# హారర్ థ్రిల్లర్‌లో రామ్?



ఇటీవల 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంలో ప్రేక్షకుల ముందుకొచ్చారు హీరో రామ్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది. గత కొంతకాలంగా కెరీర్‌లో హిట్ కోసం ఎదురుచూస్తున్నారు రామ్. ఈ నేపథ్యంలో ఆయన తన పంథాను మార్చుకొని తొలిసారి ఓ హారర్ థ్రిల్లర్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. కిషోర్ గోపు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని ఆర్కా మీడియా సంస్థ నిర్మించనుందని సమాచారం. ఈ సినిమా కథా రూపకల్పనలో రామ్ కూడా భాగమయ్యారని, రెగ్యులర్ ఫార్మాట్‌కు భిన్నమైన ఈ కథపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఫిల్మ్ నగర్ టాక్. జనవరిలో తొలివారంలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడుతుందని, అదే నెలాఖరులో షూటింగ్ ప్రారంభమవుతుందని వార్తలొస్తున్నాయి.



# స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?

ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.